పురస్కారాల ప్రదానోత్సవం

నటుడు పృథ్వీకి పురస్కారాన్ని అందజేసిన నంగునూరి చంద్రశేఖర్

ముషీరాబాద్, అక్టోబర్ 1: భారతి మ్యూజిక్ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో పద్మవిభూషణ్ డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు శతజయంతిని పురస్కరించుకొని వివిధ రంగాల ప్రముఖులకు శ్రీ భారతి అక్కినేని పురస్కారాల ప్రదానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో తిరుమల గ్రూప్స్ అధినేత నంగునూరి చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొని సినీ నిర్మాత నిట్టల గోపాలకృష్ణకు విశ్వ కళా చైతన్య భారతి బిరుదును, నటుడు పృథ్వీరాజ్‌కు నట చైతన్య భారతి బిరుదు, పెద్దింటి రామంకు విశ్వ కళాచైత్య భారతి, యోగా గురువు లక్ష్మీనారాయణ పురస్కారాలను అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌వీ ప్రసాద్, కే శారద, సీఎం రాజు, శ్రీనివాస్, సాయిబాబు, హుస్సేన్, చింతలపాటి సురేశ్, డాక్టర్ సత్య తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు 4శాతం రిజర్వేషన్ అమలు చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న షేక్‌హబీబ్

చిక్కడపల్లి,అక్టోబర్1: దివ్యాంగులకు ప్రమోషన్లల్లో 4శాతం రిజర్వేషన్లు పక్కగా అమలు అయ్యేలా చేయాలని దివ్యాంగ ఉద్యోగుల సంఘం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. సంఘం సర్వసభ్య సమావేశం ఆదివారం సాయంత్రం చిక్కడపల్లి నగర గ్రంథాలయంలో నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు షేక్ హబీబ్ మాట్లాడుతూ.. జీఓ 317 ద్వారా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి తగు న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ జి.రాజవర్ధన్, అసోసియేట్ ప్రెసిడెంట్ బండినాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడు ఈదయ్య, మిర్యాల శ్రీనివాస్, బొల్లం మహేందర్, రవీందర్, శోభారాణి, సురేందర్, మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బంచ్ కేబుల్ పనుల పరిశీలన..

బంచ్ కేబుల్ పనులను పరిశీలిస్తున్న ముఠా జయసింహ

చిక్కడపల్లి, అక్టోబర్1: ప్రజలకు తమ దృష్టికి తీసుకొచ్చిన ప్రతి సమస్యను పరిష్కరిస్తున్నామని బీఆర్ఎస్ నాయకుడు ముఠా జయసింహ అన్నారు. గాంధీనగర్ డివిజన్ చిక్కడపల్లి పార్థివాడలో ఉన్న బంచ్ కేబుల్ పనులను ఆదివారం ఆయన పరిశీంచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విద్యుత్ తీగల స్థానంలో బంచ్ కేబుల్ ఏర్పాటు చేయాలని స్థానికులు ఎమ్మెల్యేను దృష్టికి తీసుకొచ్చారని తెలిపారు. స్పందించిన ఎమ్మెల్యే బంచ్ కేబుల్ ఏర్పాటు చేయిస్తున్నారని తెలిపారు. డివిజన్ అధ్యక్షుడు ఎం.రాకేశ్‌కుమార్, ఎర్రం శ్రీనివాస్ గుప్తా, గుండు జగదీశ్‌బాబు, శ్రీకాంత్, సత్యనారాయణ, పి.ఎస్. శ్రీనివాస్, పి.రాజ్‌కుమార్, వంశి, నరసింహమూర్తి, బస్తీ వాసులు శక్తి, హీరా, రూపేశ్, కిరణ్, రాకేశ్ పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

కవాడిగూడ, అక్టోబర్ 1: గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు ఆదివారం గాంధీనగర్ పోలీసులు తెలిపారు. ఎస్ఐ జీవన్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గాంధీనగర్ పోలీస్‌స్టేషన్ సెక్టార్-2 ప్రాంతంలో క్యూర్ రిహబ్ ఫిజియోథెరపీ అండ్ రిహాబిలిటేషన్ సెంటర్ బోయిగూడ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం పడి ఉన్నదని, మృతుడి వయస్సు 50 సం.లు ఉన్నట్లు తెలిపారు. మహమ్మద్ అబ్దుల్ కలీం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని, మృతదేహాన్ని గాంధీ దవాఖాన మార్చురీలో భద్రపరిచినట్లు ఎస్ఐ జీవన్‌రెడ్డి వెల్లడించారు. ఎవరైనా మృతుడి ఆచూకీ తెలినవారు ఉంటే గాంధీనగర్ పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని కోరారు.

నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశాం

● ఎమ్మెల్యే ముఠా గోపాల్

డ్రైనేజీ, మంచినీటి సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే ముఠా గోపాల్‌కు వినతిపత్రం ఇస్తున్న కాలనీవాసులు

చిక్కడపల్లి,అక్టోబర్1: ముషీరాబాద్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశామని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. ప్రతి నిత్యం ప్రజల్లో ఉంటూ వారి సమస్యలు తెలుసుకుంటూ సమస్యలను పరిష్కరించామని వివరించారు. రాంనగర్ డివిజన్ బాగ్‌లింగంపల్లి హెచ్ఐజీలో ఆదివారం ఎమ్మెల్యే పర్యటించారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు డ్రైనేజీ, మంచినీటి సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇచ్చారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు తమ దృష్టికి తీసుకొచ్చిన ప్రతి సమస్యను శాశ్వతంగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కోట్లాది రూపాయిలతో నూతన డ్రైనేజీ, మంచినీటి పైప్‌లైన్ , వీడీసీసీ రోడ్డు నిర్మించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువజన విభాగంనాయకుడు ముఠా జయసింహ, డివిజన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మోజస్, మన్నె దామోదర్ రెడ్డి, నాయకులు బబ్లూ, రమేశ్‌రెడ్డి, నాగభూషణం, ముచ్చకుర్తి ప్రభాకర ప్రవీణ్ ముదిరాజ్ పాల్గొన్నారు.

కీలక ప్రాజెక్ట్‌ల రూపకర్త మోక్షగుండం విశ్వేశ్వరయ్య

సమావేశంలో పాల్గొని మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ఎస్.మధుసూదనాచారి

ముషీరాబాద్, అక్టోబర్ 1: ఆధునిక భారత దేశంలో పలు కీలక ప్రాజెక్ట్‌లకు రూపకల్పన చేసిన మహనీయుడు మోక్షగుండం విశ్వేశ్వరయ్య అని ఎమ్మెల్సీ ఎస్.మధుసూదనాచారి అన్నారు. చిక్కడపల్లి త్యాగరాయ గాన సభలో జరుగుతున్న శతాబ్ది పూర్వ మహనీయుల యాదిలో భాగంగా ఆదివారం భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య సంస్మరణ సభ జరిగింది. ఈ కార్యక్రమంలో మధుసూదనాచారి ముఖ్య అతిథిగా పాల్గొని మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. కర్ణాటక రాష్ట్రంలో భారీ ప్రాజెక్టుల నిర్మాణంలో విశేష ప్రతిభ చూపిన విశ్వేశ్వరయ్య నిజాం కాలంలో మూసీ వంటి కీలక ప్రాజెక్టుల నిర్మాణంలో భాగస్వాములయ్యారని అన్నారు. తెలంగాణ ప్రాంతంలో పలు మంచినీరు అందించే ప్రాజెక్ట్‌ల నిర్మాణానికి రూపకల్పన చేసి దనదైన ముద్ర వేసుకున్నారని కొనియాడారు. గానసభ అధ్యక్షుడు కళా జనార్దనమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ బి. జయరాములు, శ్రీమణి, టి. చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

డీఎస్సీ-2008 ఎస్‌జీటీలో నష్టపోయిన బీఈడీ మెరిట్ అభ్యర్థులకు ఉద్యోగాలను ఇవ్వాలి

కవాడిగూడ, అక్టోబర్ 1: డీఎస్సీ-2008 ఎస్‌జీటీలో నష్టపోయిన బీఈడీ మెరిట్ అభ్యర్థులకు ఉద్యోగాలను ఇవ్వాలని డీఎస్సీ-2008 బీఈడీ మెరిట్ క్యాండిడేట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పి. ఉమామహేశ్వర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి జయప్రకాశ్, జాయింట్ సెక్రెటరీ శ్రీనివాస్ చావ్లా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆదివారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో అసోసియేషన్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ డీఎస్సీ-2008 ఎస్‌జీటీలో నష్టపోయిన బీఈడీ మెరిట్ అభ్యర్థులకు ఉద్యోగాలు ఇస్తామని 2016 వరంగల్ మహాసభలో ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని కోరుతూ అభ్యర్థులు 'సత్యాగ్రహ దీక్ష' చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డీఎస్సీ-2008 ఎస్‌జీటీ (సెకెండరీ గ్రేడ్ టీచర్స్) నోటిఫికేషన్ ప్రకారం సెలెక్ట్ అయి ఉద్యోగం రాక, నష్టపోయిన బీఈడీ అభ్యర్థులకు తీవ్ర నష్టం జరిగిందని అన్నారు. పక్క రాష్ట్రానికి చెందిన ఏపీ అభ్యర్థులకు ఆ రాష్ట్ర ప్రభుత్వం వారికి ఎంటీఎస్ విధానంతో 2021 జూలైలో ఎస్‌జీటీ ఉద్యోగాలు కల్పించడం జరిగిందని అన్నారు. అసోసియేషన్ ప్రతినిధులు మహేందర్‌రెడ్డి, బాపురెడ్డి, రమేశ్, వెంకన్న, చంద్రశేఖర్, నరేశ్, కృష్ణవేణి, విజయలక్ష్మి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్‌లో పెట్టేలా ఉద్యమిస్తాం

సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ ప్రభంజన్‌యాదవ్

చిక్కడపల్లి, అక్టోబర్1 : కేంద్ర ప్రభుత్వం మెడలు వంచైనా సరే చట్ట సభల్లో బీసీ రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్ లో పెట్టేలా ఉద్యమిస్తామని సామాజిక న్యాయ జేఏసీ అధ్యక్షుడు ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్ అన్నారు. ఆదివారం సాయంత్రం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సామాజిక న్యాయ జేఏసీ ఆధ్వర్యంలో చట్ట సభల్లో బీసీ రిజర్వేషన్ల సాధన అంశంపై రౌంట్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ ప్రభంజన యాదవ్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బీసీలంతా ఐక్యంగా ఉద్యమించాల్సిన సమయం అసన్నమైందని అన్నారు. ఈ సమావేశంలో వంగా రాములు గౌడ్, నరేందర్ గౌడ్, బత్తుల సిద్దేశ్వర్, నాగేశ్ ముదిరాజ్, ప్రొఫెసర్ అన్వర్ ఖాన్, పరుశరాజ్, సోగారా బేగం, దాసోజు, లలిత, రోజు, పద్మ, నాగుల శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

రోడ్డును శుభ్రం చేస్తున్న రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్

కవాడిగూడ/చిక్కడపల్లి, అక్టోబర్ 1: గాంధీగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు రత్నసాయిచంద్ ఆధ్వర్యంలో ఆదివారం 'స్వచ్ఛ భారత్'ను నిర్వహించారు. రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కే లక్ష్మణ్ హాజరై స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకుడు గోపాల్‌రెడ్డి, నాయకులు శ్రీకాంత్, ఉమేశ్, నర్సింగ్ రావు, సాయికుమార్ పాల్గొన్నారు. అదేవిధంగా దోమలగూడలోని అడ్వకేట్ కాలనీలో శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వరంలో బస్తీలో చెత్తా చెదారాన్ని ఊడ్చి శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు శ్రీనివాస్, డి. రాములు, కే. ఆంజనేయులు, ఆర్. రాజు, గంగాధర్, వివేక్ పాల్గొన్నారు.

దోమలగూడ జీహెచ్ఎంసీ పార్కులో...

స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం దోమలగూడలోని జీహెచ్ఎంసీ పార్కులో స్థానిక కార్పొరేటర్ గోడ్సల రచనశ్రీ ఆధ్వర్యంలో చెత్తా చెదారాన్ని తొలగించారు. తమ ఇంటి పరిసరాలలో పేరుకుపోయిన చెత్తను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు జి. వెంకటేశ్, సలంద్రి శ్రీనివాస్ యాదవ్, పరిమల్ కుమార్, రామేశ్ రామ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజలకు ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ శ్రీ పొగాకుల విష్ణువర్ధన్ తండ్రి పొగాకుల యాదగిరి, వయస్సు: 38 సంవత్సరాలు, వృత్తి: నివాసం: ఇం.నం. 63, కార్ఖానా, సికింద్రాబాద్ వారు మునిసిపల్ నంబర్లు 1-1-652/B (PTIN No. 1090109650, 1-1-652/B/1 & 2 (PTIN No. 1090109651) మరియు 1-1-652/B/3 & 4 (PTIN No. 1090108793) విస్తీర్ణం 458 చ.గజాలు మరియు 107 చ.గజాలలో 53.5 చ.గజాల విస్తీర్ణం కామన్ ప్యాసేజ్‌లో సగం వాటా కలిగిన ఇంటికి సంబంధించి శ్రీ ఆనందం వెలగండుల తండ్రి లేటు V.శంకరయ్య, వయసు సుమారు 72 సంవత్సరాలు, R/o. ఇం.నం.1-1-652/b, గాంధీనగర్, హైదరాబాద్, తెలంగాణ-500080తో అమ్మక ఒప్పందం కుదుర్చుకున్నారు. అమ్మకందారు రిజిస్టర్డ్ సేల్ డీడ్ నం. 3831/1975, తేది: 18-09-1975, R.O. హైదరాబాద్ వద్ద నమోదైన ప్రకారం సదరు ఆస్తి యొక్క సంపూర్ణ యజమాని మరియు స్వాధీనదారు. ఈ ఆస్తి దిగువ ఇచ్చిన షెడ్యూల్‌లో మరింత సవివరంగా వివరించబడినది. మా క్లయింట్ అడ్వాన్స్ అమ్మక ప్రతిఫలంగా తగినంత మొత్తాన్ని కూడా చెల్లించారు. ఎవరైనా వ్యక్తి లేదా వ్యక్తులకు సదరు ఆస్తి లేదా దానిలోని ఏదైన భాగంపై ఏవిధమైన హక్కు, టైటిల్ లేదా ప్రయోజనం లేదా పై అమ్మక వ్యవహారం పట్ల ఏదైనా అభ్యంతరం ఉంటే ఈ ప్రమరణ నుండి ఒక వారంలోగా అన్ని సంబంధిత ఒరిజినల్ డాక్యుమెంట్లతో పాటు దిగువ సంతకందారును సంప్రదించవలెను. సదరు కాలంలోగా ఎట్టి అభ్యంతరాలు అందనట్లయితే ఆ తరువాత ఎట్టి పరిస్థితులలోను ఎట్టి క్లెయిమ్ పరిశీలించబడదు మరియు మా క్లయింట్ అమ్మక వ్యవహారము/లు పూర్తిచేస్తారు మరియు ఆ తరువాత ఎట్టి అభ్యంతరాలు పరిశీలించబడవు.

షెడ్యూల్

హైదరాబాద్, బాకారం, గాంధీనగర్ వద్దగల సర్వే నం. 119లోని 107 చ.గజాలలో 53.5 చ.గజాల విస్తీర్ణం కామన్ ప్యాసేజ్‌లో సగం వాటా మరియు 458 చ.గజాల విస్తీర్ణం, మునిసిల్ నంబర్లు 1-1-652/B (PTIN No. 1090109650, 1-1-652/B/1 & 2 (PTIN No. 1090109651) మరియు 1-1-652/B/3 & 4 (PTIN No. 1090108793) కలిగిన ఇల్లు మొత్తం. సరిహద్దులు: ఉత్తరం: కామన్ ప్యాసేజ్ మరియు ప్లాట్ నం.1 పై ఇల్లు, దక్షిణం: ప్లాట్ నం. 3పై ఇం.నం. 1-1-452/C. తూర్పు: 40' వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నం. 2-A పై ఇం.నం. 1-1-652/B/5

సం/- V. శ్రీధర్ బాబు
K. పావని
దాడి కమల
అడ్వకేట్స్
ఇం.నం. 10-3-93/5/A, సమతానగర్, పోస్టాఫీస్ దగ్గర, లింగోజీగూడ, సరూర్‌నగర్, హైదరాబాద్-035.
మొబైల్ నం. 8985511389.